

కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్రీడలపై జరిగిన అవగాహన కార్యక్రమంలో సైక్లింగ్ ఛాంపియన్ సాయిచరణ్‌యాదవ్

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



జేఎన్‌టీయూ ఇండోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులతో రిజిస్ట్రార్ జయలక్ష్మి

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రీడల్లో రాణించాలని సైక్లింగ్ ఛాంపియన్ సాయిచరణ్‌యాదవ్ అన్నారు. ప్రధాని మోదీ ఖేలో ఇండియా డైలాగ్ వర్చువల్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన క్రీడా అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. తాను సైక్లింగ్‌లో సాధించిన విజయాలను విద్యార్థులకు వివరించారు. క్రీడలతో కలిగే ప్రయోజనాలు, ఉన్న సదుపాయాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల ప్రశ్నలకు సమాధానమిచ్చారు. కళాశాల అధ్యాపకులు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కరుణాకర్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగుల వేణు, డాక్టర్ పద్మ, జలీల్ తదితరులు పాల్గొన్నారు. క్రీడలకు జేఎన్‌టీయూలో పెద్దపీట వేస్తున్నామని రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జయలక్ష్మి అన్నారు. ఈనెల 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం వర్సిటీ ఇండోర్ స్టేడియంలో ఆమె మాట్లాడారు. చదువుతోపాటు ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో రాణించేలా ఆసక్తి చూపాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.నరసింహారెడ్డి జాతీయ క్రీడా సంబరాలు ప్రారంభించారు. క్రీడా కార్యదర్శి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.